Pending

रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రి సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది



| | | | | |
|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | ११ अक्टूबर/ १५ बाद्रपद | खण्ड १७ |
| No. 1 | New Delhi | Monday | 11 October, 2010/15 Badrapad | Vol. 17 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 11 అక్టోబర్, 2010/15 భాద్రపద | సంపుటము 17 |



## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 7th June, 2010/Chaitra, 1932 Vikruthi.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Anti-Apartheid (United Nations Convention) Act, 1981 [Act No. 48 of 1981] (2) The Anti-Hijacking Act, 1982 [Act No. 65 of 1982] (3) The Protection of Human Rights Act, 1993 [Act No. 10 of 1994] (4) The Coastal Aquaculture Authority Act, 2005 [Act No. 24 of 2005] (5) The Protection of Women from Domestic Violence Act, 2005 [Act No. 43 of 2005] and (6) The Scheduled Tribes and Other Traditional Forest Dwellers (Recognition of Forest Rights) Act, 2006 [Act No. 2 of 2007] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

F-1

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ
## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) వర్ణ వివక్ష వ్యతిరేక (ఐక్య రాజ్యసమితి ఒడంబడిక) చట్టము, 1981(1981లోని 48వ చట్టము) (2) విమాన అపహరణ వ్యతిరేక చట్టము, 1982 (1982లోని 65వ చట్టము) (3) మానవ హక్కుల రక్షణ చట్టము, 1993 (1994లోని 10వ చట్టము) (4) సముద్ర తీర నీటి ప్రాణుల పెంపకపు ప్రాధికార చట్టము, 2005 (2005లోని 24వ చట్టము) (5) గృహహింస నుండి మహిళల రక్షణ చట్టము, 2005 (2005లోని 43వ చట్టము) మరియు (6) అనుసూచిత జనజాతుల మరియు ఇతర పరంపరానుగత అటవీ నివాసితుల (అటవీ హక్కుల గుర్తింపు) చట్టము, 2006 (2007లోని 2వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# విమాన అపహరణ వ్యతిరేక చట్టము, 1982

## 1982లోని 65వ చట్టము.

[6 నవంబరు, 1982]

*విమానములను శాసన విరుద్ధముగా అభిగ్రహణను అణచివేయుట కొరకై జరిగిన ఒడంబడిక తీర్మానములను మరియు దానికి సంబంధించిన విషయములను అమలుపరచుటకైన చట్టము.*

హేగ్ నగరమున 1970 డిసెంబరు 16వ తేదీనాడు విమానములను శాసన విరుద్ధముగా అభిగ్రహణను అణచివేయుట కొరకు జరిగిన ఒడంబడిక తీర్మానముపై సంతకము జరిగినందుననూ;

సదరు ఒడంబడిక యొక్క తీర్మానములను భారతదేశము ఒప్పుకొనుట యుక్తమని మరియు దానిని అమలుపరచుటకు మరియు దానికి సంబంధించిన విషయముల కొరకు నిబంధనలు చేయుట యుక్తమైనందుననూ;

భారత గణ రాజ్యము యొక్క ముప్పది మూడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

### అధ్యాయము - 1

### ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ, వర్తింపు మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును విమాన అపహరణ వ్యతిరేక చట్టము, 1982 అని పేర్కొన వచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును మరియు, ఈ చట్టములో, అన్యథా నిబంధించబడిననే తప్ప ఎవరేని వ్యక్తిచే భారత దేశము వెలుపల దాని క్రింద చేసిన ఏదేని అపరాధమునకు కూడ ఈ చట్టము వర్తించును.

(3) ఇది కేంద్రప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతముచేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,-

(ఎ) "విమానము" అనగా మిలిటరీ విమానము లేదా కస్టమ్స్ లేదా పోలీసు సేవల నిమిత్తము వినియోగిస్తున్న విమానము కాకుండ భారతదేశములో రిజిస్టరు అయినను, కాకున్నను ఏదేని విమానము అని అర్థము;

(బి) "భారతదేశములో రిజిస్టరు అయిన విమానము" అనగా భారతదేశములో తత్సమయమున రిజిస్టరైవుండిన విమానము అని అర్థము;

(సి) "ఒడంబడిక దేశము" అనగా హేగ్ ఒడంబడిక తీర్మానములు తత్సమయమున ఏ దేశమునందు అమలునందుండునో ఆ దేశము అని అర్థము;

(డి) "హేగ్ ఒడంబడిక" అనగా విమానములు శాసన విరుద్ధముగా అభిగ్రహణను అణచివేయుట కొరకు హేగ్ నందు 1970, డిసెంబరు 16వ తేదీన జరుపబడి సంతకము చేయబడిన ఒడంబడిక అని అర్థము;

(ఇ) "మిలటరీ విమానము" అనగా ఏదేని దేశమునకు చెందిన నౌకా, మిలిటరీ, వైమానిక దళము లేదా ఏదైన ఇతర సాయుధ బలములకు చెందిన విమానము అని అర్థము మరియు ఇందులో వివరించిన ప్రయోజనము నిమిత్తము ఏదేని అట్టి బలములో ఉన్న ఒక వ్యక్తిచే తత్సమయమున ఆదేశించబడు ప్రతి విమానము చేరియుండును.

## అధ్యాయము - 2

## విమాన అపహరణ మరియు తత్సంబంధ అపరాధములు

విమాన అపహరణ

3.(1) నడుపబడుచున్న విమానములోనున్న ఏ వ్యక్తి అయినను శాసన విరుద్ధముగా బలప్రయోగము చేయుటద్వారా లేదా బలప్రయోగముతోబెదిరించుట ద్వారా లేదా ఏదేని ఇతర రూపములలో జడిపించుట ద్వారా ఆ విమానమును అభిగ్రహణ లేదా దానిపై నియంత్రణను కలిగియున్న యెడల ఆ వ్యక్తి అట్టి విమానము యొక్క విమాన అపహరణ అపరాధమును చేసిన వాడగును.

(2) ఏదేని విమానము విషయములో ఉప-పరిచ్ఛేదము (1)లో పేర్కొనిన పనులలో వేటినైనను చేయు లేదా ఏదేని అట్టి పనిని చేయుటకు దుష్ప్రేరణను చేయు వారెవరైనను కూడా అట్టి విమాన అపహరణ అపరాధము చేసినట్లుగా భావించబడవలెను.

(3) ఈ పరిచ్ఛేదము యొక్క ప్రయోజనముల నిమిత్తము విమానములో అందరు ఎక్కిన తరువాత దానిబయటి తలుపులన్నియు మూసివేయబడి, అందరు దిగుటకుగాను ఏదేని అట్టి తలుపు తీయబడునంత వరకు గల ఏదేని కాలావధిని ఆ విమానము నడుచుచున్నట్లుగా భావించవలెను. ఆ విమానము బలవంతముగా భూమికి దింపవలసిన సందర్భములలో ఆ విమానము, ఏ దేశములో అయితే బలవంతముగా లాండింగ్ చేయబడుతున్నదో ఆ దేశ సమర్థ ప్రాధికారులు ఆ విమానము లేదా అందులోని వ్యక్తులు లేదా ఆస్తులపై భాధ్యతను చేపట్టునంత వరకు విమాన అపహరణ కొనసాగుచున్నట్లుగా భావించబడవలెను.

విమాన అపహరణపై దండన.

4. విమాన అపహరణ అపరాధమునకు పాల్పడిన వారెవరైనను జీవిత కాలావధికి కారావాసముతో శిక్షించబడవలెను మరియు జరిమానాకుకూడ పాత్రులు అగుదురు.

విమాన అపహరణతో సంబంధమున్న హింసాకృత్యము లకు గాను దండన.

5. విమాన అపహరణ అపరాధమునకు పాల్పడుతున్న ఎవరేని వ్యక్తి అట్టి అపరాధమునకు సంబంధించి ఆ విమానములోని ఎవరేని ప్రయాణీకుడు లేదా సిబ్బంది సభ్యునిపై ఏదేని హింసాకృత్యము జరిపిన యెడల, అదే కృత్యమును భారతదేశములో చేసినచో భారతదేశములో తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద ఏ దండనతో శిక్షింపబడునో అదేదండనతో శిక్షించబడవలెను.

దర్యాప్తు మొదలగు అధికారములను ఇచ్చుట. (1974లో 2వది)

5-ఏ.(1) క్రిమినలు ప్రక్రియాస్మృతి,1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈచట్టము యొక్క ప్రయోజనముల నిమిత్తము, కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 క్రింద ఒక పోలీసు అధికారిచే వినియోగించబడు అరెస్టు చేయు, దర్యాప్తు చేయు మరియు అభియోగము జరుపు అధికారములను ఎవరేని కేంద్ర ప్రభుత్వ అధికారికి ఈయ వచ్చును.

(2) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుపరచుటలో ఉపపరిచ్ఛేదము (1) లో నిర్దేశించబడిన కేంద్ర ప్రభుత్వ అధికారికి సహకరించుటకు తోడ్పడవల-సిందిగా పోలీసు అధికారులందరు మరియు ప్రభుత్వ అధికారులందరు ఇందుమూలంగా కోరబడి అధికారము పొంది వున్నారు.

అధికారితా పరిధి.

6. (1) ఉప-పరిచ్ఛేదము (2)లోని నిబంధనలకు లోబడి 4వ పరిచ్ఛేదము లేదా 5వ పరిచ్ఛేదము క్రింద అపరాధమును భారతదేశము వెలుపల చేసినప్పుడు భారతదేశము లోపల ఏదేని స్థలములో, అట్టి అపరాధమునే చేసివుండినట్లు ఆయన కనుగొనబడినచో ఎట్లో అట్లు, ఆ అపరాధమునకు గాను ఆయనపై చర్య తీసుకొనవచ్చును.

(2) ఏ న్యాయ స్థానముగాని, -

(ఎ) అట్టి అపరాధము భారతదేశములో రిజిస్టరయిన విమానములోనే జరిగి వుండిననే తప్ప;

(బి) అట్టి అపరాధమును, ఏ విమానంలో జరుపబడిందో, ఆ విమానం, సిబ్బంది రహితముగా, తన ప్రధాన వర్తకస్థానములో లేక ఏదేని అట్టి వర్తక స్థానము లేనప్పుడు తన శాశ్వత నివాసస్థానములో, భారత దేశములో వుండిన ఎవరైనా లీజు స్వీకర్తకు లీజుకు ఈయబడి వుండిననే తప్ప; లేక

(సి) ఆరోపింపబడిన అపరాధి భారత పౌరుడు అయి వుండి లేదా విమానములో ఉండివుంటూ అట్టి అపరాధము జరిగిన విమానము, భారతదేశములో దిగుచున్నప్పుడు (లాండింగ్ అవుతున్నప్పుడు) లేదా భారతదేశములో కనుగొనబడిననేతప్ప 4వ పరిచ్ఛేదము లేదా 5వ పరిచ్ఛేదము క్రింద భారతదేశము వెలుపల జరిగిన అపరాధముగా సంజ్ఞానము చేయరాదు.

నియోగించబడిన న్యాయస్థానములు.

6-ఏ.(1) సత్వర విచారణ జరుపు ప్రయోజనము నిమిత్తము రాజ్య ప్రభుత్వము, ఉన్నత న్యాయస్థానము యొక్క ప్రధానన్యాయమూర్తి సమ్మతితో అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా అధిసూచనలో నిర్దిష్టపరచబడునట్టి ప్రాంతము లేక ప్రాంతముల కొరకు ఒక సెషన్స్ న్యాయస్థానమును నియోగించబడు న్యాయస్థానముగా నిర్దిష్టపరచవలెను.

(1974లో 2వది)

(2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికినీ నియోగింపబడిన న్యాయస్థానము ఆచరణీయమైనంత మేరకు రోజువారిగా విచారణను జరుపవలెను.

నియోగించబడిన న్యాయ స్థానము చేత విచారింపబడు అపరాధములు. (1974లో 2వది)

6-బీ. (1) క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, -

(ఎ) ఈ చట్టము క్రింది నేరములన్నియు 6-ఏ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద నిర్దిష్టపరచబడినట్టి నియోగింపబడిన న్యాయస్థానముచే మాత్రమే విచారించబడవలెను.

(1974లో 2వది)

(బి) ఈచట్టము కారణముగా అపరాధము చేసినాడని ఆరోపించబడిన లేదా అనుమానించబడిన వ్యక్తిని క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క167వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) లేక ఉప-పరిచ్ఛేదము (2ఏ) క్రింద మేజిస్ట్రేటు వద్దకు పంపబడినప్పుడు అట్టి మేజిస్ట్రేటు జ్యుడిషియల్ మెజిస్ట్రేటు అయిన సందర్భములో మొత్తముమీద పదిహేను దినములకు మరియు అట్టి మెజిస్ట్రేటు నిర్వహణా మెజిస్ట్రేటు అయిన సందర్భములో మొత్తము మీద ఏడు దినములకు మించనట్టి కాలావధికి తాను సబబని భావించునట్టి అభిరక్షలో అట్టి వ్యక్తిని నిర్బంధించుటకు ప్రాధికారమీయవచ్చును.

అయితే, అట్టి మెజిస్ట్రేటు,-

(i) పైన పేర్కొనబడినట్టి వ్యక్తిని తన వద్దకు పంపబడినపుడు; లేక

(ii) అట్లు లేక అతనిచే ప్రాధికారమీయబడిన నిర్బంధ కాలావధి ముగియుటకు పూర్వము ఏదేని సమయములో అట్టి వ్యక్తిని నిర్బంధించుట అనవసరమని భావించినపుడు అట్టి వ్యక్తిని అధికారితా పరిధి కలిగియున్న నియోగింపబడిన న్యాయస్థానమునకు పంపుటకు అతడు ఉత్తరువునీయవలెను;

(1974లో 2వది)

(సి) నియోగింపబడిన న్యాయస్థానము ఖండము (బి) క్రింద తన వద్దకు పంపబడిన వ్యక్తి విషయములో క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క 167వ పరిచ్ఛేదము క్రింద ఒక కేసును విచారించుటకు అధికారితాపరిధి కలిగిన ఒక మేజిస్ట్రేటుకు ఏ అధికారముగలదో దానినే ఆ పరిచ్ఛేదము క్రింద అట్టి కేసులో అతని వద్దకు పంపబడిన నిందిత వ్యక్తి విషయములోను వినియోగించ వచ్చును;

F-4.

(డి) నియోగింపబడిన న్యాయస్థానము ఈ విషయములో ప్రాధికార మీయబడిన కేంద్ర ప్రభుత్వము లేక సందర్భానుసారముగా రాజ్య ప్రభుత్వము యొక్క అధికారిచే చేయబడిన ఫిర్యాదును అవలోకించిన మీదట ఆ అపరాధమును దానిని చేసిన నిందితుడు లేకుండానే విచారణకు సంజ్ఞానము చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద ఒక అపరాధమును విచారణ చేయునపుడు నియోగించబడిన న్యాయస్థానము ఆ విచారణలోనే ఈ చట్టము క్రింద అపరాధము కాని ఏదేని అపరాధమునకు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 క్రింద చార్జీచేయ బడినట్టి నిందితుడున్న అపరాధమును కూడా విచారించవచ్చును. (1974లో 2వది)

నియోగించబడిన న్యాయస్థానము సందున్న ...తిని

6-సీ. ఈ చట్టములో ఇతర విధముగా నిబంధించబడిననే తప్ప క్రిమినలు ప్రక్రియాస్మృతి, 1973 యొక్క నిబంధనలు నియోగించబడిన న్యాయస్థానము సమక్షమునందున్న చర్యలకు వర్తించును మరియు నియోగించబడిన న్యాయస్థానము సమక్షమున అభియోగమును నిర్వహించుచున్న వ్యక్తిని పబ్లికు ప్రాసిక్యూటరుగా భావించవలెను."

## అధ్యాయము - 3

## వివిధములు

ప్రత్యర్పణకు సంబంధించిన నిబంధనలు.

7. (1) 4వ పరిచ్ఛేదము మరియు 5వ పరిచ్ఛేదము క్రింది అపరాధములు, విదేశీ నేరస్థులను అప్పగించదగి వున్న అపరాధములుగా చేరివున్నట్లు భావించబడ-వలెను. ఈ అపరాధములు భారతదేశము ఒడంబడికలో పాల్గొన్న దేశములతో చేసుకొనిన ప్రత్యర్పణ ఒప్పందాలన్నిటిలోను నిబంధించబడి ఈ చట్టము ప్రారంభమైన తేదీన భారతదేశమునకు విస్తరించబడి దానిపై బద్ధమై వుండును.

1962లోని 34వ చట్టము.

(2) ప్రత్యర్పణ చట్టము, 1962ను ఈ చట్టము క్రింది అపరాధములకు వర్తింపజేయు ప్రయోజనముల నిమిత్తము, ఒడంబడికలో పాల్గొనిన దేశములో రిజిస్టరు చేయబడిన ఏదేని విమానము, ఆ విమానము ప్రయాణించుచు- న్నప్పుడు ఎప్పుడైనను తత్సమయమున అది ఏదేని ఇతరదేశపు అధికారితా పరిధిలో కూడ ఉన్నప్పటికిని, లేనప్పటికిని, రిజిస్టరైన దేశ అధికారితా పరిధి లోపల ఉన్నట్లుగా భావించబడవలెను.

జామీనుకు సంబంధించిన నిబంధన. (1974లో 2వది)

"7-ఏ.(1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని ఈ చట్టము క్రింది శిక్షింపదగిన అపరాధము చేసినట్లు ఆరోపించబడిన ఏ వ్యక్తి గాని అతడు అభిరక్షలో ఉన్నచో, -

(ఎ) అతని విడుదల దరఖాస్తును వ్యతిరేకించుటకు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు అవకాశమునీయబడి వుంటే తప్ప; మరియు

(బి) పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆ దరఖాస్తును వ్యతిరేకించినప్పుడు అట్టి అపరాధమునకు అతడు దోషికాడని, నమ్ముటకు తిరిగి వినియోగింపదగిన కారణములున్నవని మరియు జామీనులోనున్నప్పుడు అతడు ఏదేని అపరాధమును చేయుటకు అవకాశము లేదని విశ్వసిస్తే తప్ప అతనిని జామీనుపైగాని, సొంత బాండుపైగాని విడుదల చేయరాదు.

(1974 లో 2వది)

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్ధిష్టపరచబడిన జామీను మంజూరుకు సంబంధించిన పరిమితులు, జామీను మంజూరిపై క్రిమినల్ ప్రక్రియా స్మృతి,1973 క్రింద లేక తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనము క్రిందవున్న పరిమితులకు అదనముగా వుండును.

(1974 లో 2వది)

(3) ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు క్రిమినల్ ప్రక్రియాస్మృతి, 1973 యొక్క 439వ పరిచ్ఛేదము క్రింద జామీను విషయములో ఉన్నత న్యాయస్థానము యొక్క ప్రత్యేక అధికారములను ప్రభావితము చేయునవిగా భావించబడరాదు.

ఒడంబడికకు గల కాంట్రాక్టు పక్షకారులు.

8. కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా హేగ్ ఒడంబడికతో కాంట్రాక్టు చేసుకొన్న పక్షకారులు ఎవరో, ఆ ఒడంబడిక యొక్క నిబంధనలు వారు తమకై ఏ మేరకు వినియోగించుకున్నారో ధృవీకరించవలెను మరియు అట్టి ఏదేని అధిసూచన అందులో ధృవీకరించిన విషయములకు అంతిమ సాక్ష్యమై ఉండవలెను.

**నిర్దిష్టవిమానములు ఒడంబడిక దేశములతో రిజిస్టరు చేయబడినట్లు పరిగణించుటకు అధికారము.**

9. కేంద్ర ప్రభుత్వము హేగ్ ఒడంబడిక యొక్క 5వ అనుచ్ఛేదములో పేర్కొనిన ఆవశ్యకతలు, ఏదేని విమానము విషయములో పాటించబడినాయని సంతృప్తి చెందినచో అవి అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా ఆ విమానము ఈచట్ట ప్రయోజనములనిమిత్తము ఆ అధిసూచనలో నిర్దిష్టపరచిన విధముగా అట్టి ఒడంబడిక దేశములో రిజిస్టరు అయినట్లుగా ఆదేశించవచ్చును.

**అభియోగమునకు పూర్వమంజూరీ అవసరమగుట.**

10. ఈ చట్టము క్రింద ఏ అపరాధమునకు గాని కేంద్ర ప్రభుత్వ పూర్వ మంజూరీతో తప్ప ఎట్టి అభియోగమును ప్రారంభించరాదు.

**4వ లేక 5వ పరిచ్ఛేదముల క్రింద అపరాధముల గురించి పురోభావనలు.**

10-ఏ. 4వ లేక 5వ పరిచ్ఛేదము క్రింద అపరాధమునకుగాను చేయబడు అభియోగములో, -

(ఎ) నిందితుని వద్ద నుండి ఆయుధములు, మందుగుండు సామగ్రి లేక పేలుడు వస్తువులు స్వాధీనపరచుకొనబడినాయని అట్టి ఆయుధములు, మందుగుండు సామగ్రి లేక అదే స్వభావము గలిగిన పేలుడు వస్తువులు అట్టి అపరాధము చేయుటలో ఉపయోగించబడినవని; లేక

(బి) అట్టి అపరాధము చేయుటకు సంబంధించి విమానయాన సిబ్బందిపై లేక ప్రయాణీకులపై బలమును ఉపయోగించినట్లు, బలమును ఉపయోగించి భయపెట్టినట్లు లేక ఏదేని ఇతర విధమైన జడిపింపు చేసినట్లు సాక్ష్యము ఉన్నదని నిరూపించబడితే నియోగింపబడిన న్యాయస్థానము ఇతర విధముగా నిరూపించ బడిననేతప్ప అట్టి అపరాధము ఆ నిందితుడు చేసినట్లు పురోభావన చేయవలెను.".

**సద్భావముతో తీసుకొన్న చర్యకు రక్షణ.**

11.(1) ఈ చట్టపు నిబంధనలననుసరించి సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన దేనికైనను ఎవరేని వ్యక్తిపై ఎట్టిదావా, అభియోగము లేదా ఇతర శాసనిక చర్య వుండదు.

(2) ఈ చట్టపు నిబంధనలననుసరించి సద్భావముతో చేసిన లేదా చేయుటకు ఉద్దేశించిన, దేని వలననైనను కలుగు లేదా కలుగగల ఏదేని చెరుపు నకు గాను కేంద్ర ప్రభుత్వముపై ఎట్టి దావా లేదా ఇతర శాసనిక చర్య వుండదు.